# విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకే 'అల్పాహారం'

- మండలి విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి
- హుజూరాబాద్ జడ్పీహెచ్‌ఎస్‌లో అల్పాహార పథకం ప్రారంభం


విద్యార్థులకు ఉప్మా తినిపిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్‌టౌన్,అక్టోబర్ 6: విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం పథకాన్ని ప్రవేశపెట్టారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం హుజూరాబాద్‌లోని జడ్పీహెచ్‌ఎస్ (బాలుర)లో సీఎం అల్పాహార పథకాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం పిల్లలకు వడ్డించి, తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే మధ్యాహ్న భోజనంతో చిన్నారుల ఆకలి తీరుస్తుండగా ఇక నుంచి ఉదయం వేళలో అర్ధాకలితో విద్యార్థులు ఉండవద్దనే ఆలోచనతో అల్పాహారం అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్‌కు విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు రుణపడి ఉంటారన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పాఠశాలకు వచ్చే పిల్లలకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ఉపాధ్యాయులు ప్రతిరోజూ మెనూ ప్రకారం అల్పాహారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధికాశ్రీనివాస్, ఎంపీపీ ఇరుమల్ల రాణి -సురేందర్‌రెడ్డి, డీపీవో వీరబుచ్చయ్య, తహసీల్దార్ విజయ్‌కుమార్, హుజూరాబాద్ ఎంఈవో వెంకట నరసింహారెడ్డి, జమ్మికుంట ఎంఈవో విడపు శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఎంపీడీవో జయశ్రీ, ఎంపీవో సురేందర్, సీడీపీవో భాగ్యలక్ష్మి, ఏసీడీపీవో మణెమ్మ, సూపర్‌వైజర్ తిరుమల, జడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయుడు సమ్మిరెడ్డి, టీచర్ అనురాధ, కౌన్సిలర్లు, అధికారులు, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

### పేద విద్యార్థులకు ఎంతో మేలు..



ప్రభుత్వం ఇప్పటికే నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నది. గ్రామీణ ప్రాంతాల నుంచి నాలాంటి విద్యార్థులు చాలా మంది టిఫిన్ చేయకుండా పాఠశాలకు వస్తున్నారు. ముఖ్యమంత్రి అల్పాహార పథకం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశపెట్టి మా అందరికి కడుపు నింపుతున్నారు. పేద విద్యార్థులకు ఈ పథకం వరం లాంటిది.

**-తూర్పాటి కీర్తన, ఏడో తరగతి**

### కష్టాలు తీరాయి..



సీఎం అల్పాహార పథకంతో స్కూలుకు వెళ్లి పిల్లలకు ఉదయం టిఫిన్ తినిపించే కష్టాలు తప్పాయి. ఉదయం విద్యార్థులకు టిఫిన్, మధ్యాహ్న భోజనం అమలవుతుండడం సంతోషంగా ఉంది. విద్యార్థుల గైర్హాజరు తగ్గడంతోపాటు ఉత్తీర్ణత పెరుగుదలపై ప్రభావం చూపిస్తుంది. మంచి పనులు చేస్తున్న సీఎం సారుకు రుణపడి ఉంటాం.

**-డీ స్వర్ణలత, విద్యార్థిని తల్లి (హుజూరాబాద్)**

## పేదల మనిషి సీఎం కేసీఆర్

హుజూరాబాద్‌టౌన్, అక్టోబర్ 6: పేదప్రజల కష్టసుఖాలు తెలిసిన మహానేత సీఎం కేసీఆర్ అని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నియోజకవర్గ నాయకుడు గండు ప్రశాంత్‌యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చదువుకునే పిల్లల్లో పౌష్టికాహార లోపాన్ని నిర్మూలించాలనే ప్రధాన ధ్యేయంగా సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. ఒకటి నుంచి పదో తరగతి పిల్లలకు అల్పాహారం అందించేలా చర్యలు తీసుకున్న సీఎం కేసీఆర్‌కు విద్యార్థులు, తల్లిదండ్రులు, బీఆర్‌ఎస్‌వీ తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వెల్లడించారు. ఈ పథకాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## బీఆర్‌ఎస్‌దే విజయం

సైదాపూర్, అక్టోబర్ 6: రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ విజయం సాధిస్తుందని ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ పోలు ప్రవీణ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని తెలిపారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్‌కే ప్రజామద్దతు ఉన్నదని, రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచి హ్యాట్రిక్ సాధిస్తారని తెలిపారు.

## పాదయాత్ర పోస్టర్ల ఆవిష్కరణ

హుజూరాబాద్‌టౌన్, అక్టోబర్ 6: కేంద్ర ప్రభుత్వం 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తానని మాట ఇచ్చి నెరవేర్చకపోవడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా ఆలంపూర్ నుంచి ఈ నెల 7న ప్రారంభమయ్యే మహాపాదయాత్ర గోడ ప్రతులను శుక్రవారం అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంటనే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా కన్వీనర్ రుద్రారపు రామచంద్రం, ఎంఐఎఫ్ నాయకులు వేల్పుల రత్నం, డాక్టర్ తడికమళ్ల శేఖర్, మేకల మల్లేశ్, ఎంఎస్పీ సీనియర్ నాయకుడు రేణిగుంట సాగర్, హుజూరాబాద్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ తునికి వసంత్, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ దేవనూరి రవీందర్, జమ్మికుంట మండల కన్వీనర్ ఎర్ర ఆదిత్య, నాయకులు మొలుగు శ్రీధర్, ఐలయ్య పాల్గొన్నారు.

# గులాబీ జోష్


బైక్‌ర్యాలీలో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ తనయుడు ఇంద్రనీల్

సైదాపూర్, అక్టోబర్6: సీఎం కేసీఆర్ హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా వొడితల సతీశ్‌కుమార్‌ను ప్రకటించడంతో గులాబీగూటిలో హర్షం వ్యక్తం అయింది. మండలకేంద్రంలో గురువారం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించగా మండలంలోని 26 గ్రామాల నుంచి ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, కార్యకర్తలు హాజరయ్యారు. 500 బైక్‌లతో పార్టీ జెండాలతో ఎలబోతారం నుంచి చింతలపల్లి, రాంచంద్రాపూర్, జాగీర్‌పల్లి, సైదాపూర్, వెన్కేపల్లి గ్రామాల్లో బైక్ యాత్ర నిర్వహించారు.ఈ ర్యాలీలో ఎమ్మెల్యేతో పాటు ఆయన తనయుడు వొడితల ఇంద్రనీల్‌బాబు పాల్గొని, యువకులతో కలిసి నృత్యాలు చేశారు. రానున్న ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటువేసి వొడితలను గెలిపించాలని కోరారు.

# విద్యుత్ ఆదా కోసమే ఎల్ ఈడీ బల్బుల పంపిణీ


ఎల్ ఈడీ బల్బులను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రాధికాశ్రీనివాస్

హుజూరాబాద్‌టౌన్, అక్టోబర్ 6: హుజూరాబాద్ పట్టణంలో విద్యుత్ ఆదా కోసం నిర్మల ఎంటర్‌ప్రైజెస్ తరపున ఎల్‌ఈడీ బల్బులు పంపిణీ చేస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ రాధికా శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆమె పట్టణంలోని పలు వార్డుల్లో ఎల్‌ఈడీ బల్బులను పంపిణీ చేశారు. పట్టణ ప్రజలు ఈ మంచి అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు. పట్టణ ప్రజల కోసం మూడు రోజులు వీటిని పంపిణీ చేస్తున్నట్లు కంపనీ యాజమాన్యం తెలిపింది. కార్యక్రమంలో ఏరియా ఇన్‌చార్జి రమేశ్, సూపర్‌వైజర్ రామకృష్ణ పాల్గొన్నారు.

# బహిరంగ సభకు తరలిన బీఆర్‌ఎస్ శ్రేణులు

గన్నేరువరం రూరల్, అక్టోబర్ 6: రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శుక్రవారం పర్యటించి పలు అభివృద్ధి పనుల ప్రారంభించారు. అనంతరం నిర్వహిస్తున్న ప్రజా ఆశీర్వాద సభకు జడ్పీటీసీ మాడుగుల రవీందర్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గంప వెంకన్న ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు తీగల మోహన్ రెడ్డి, అల్వాల కోటి, బీఆర్‌ఎస్ యువజన విభాగం నియోజవర్గ అధ్యక్షుడు గూడూరి సురేశ్ తదితరులు ఉన్నారు.


ప్రజా ఆశీర్వాద సభకు తరలి వెళ్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## రాంపూర్‌ను సందర్శించిన డీపీవో


రికార్డులను పరిశీలిస్తున్న డీపీవో

హుజూరాబాద్ రూరల్, అక్టోబర్ 6: రాంపూర్ గ్రామాన్ని డీపీవో వీర బుచ్చయ్య శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన జీపీ కార్యాలయంలో రికార్డులు, డంపు యార్డును పరిశీలించారు. ఆయన వెంట ఎంపీవో సురేందర్, పంచాయతీ కార్యదర్శి జయేందర్, సర్పంచ్ మనోహర్‌ఉన్నారు.

## సెంట్రల్ లైటింగ్ సిస్టం ప్రారంభం


సెంట్రల్ లైటింగ్ సిస్టంను ప్రారంభించిన సర్పంచ్

హుజూరాబాద్ రూరల్, అక్టోబర్ 6: కాట్రపల్లి మాలవాడలో శుక్రవారం సెంట్రల్ లైటింగ్ సిస్టాన్ని సర్పంచ్ కాసగోని నిరోషా-కిరణ్‌కుమార్ ప్రారంభించారు. రూ. లక్షా 25వేల జిల్లా పరిషత్ నిధులతో లైటింగ్ కొనుగోలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

## పత్తిపంట సాగుపై క్షేత్రస్థాయి ప్రదర్శన


పత్తిపంటను పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

సైదాపూర్, అక్టోబర్ 6: కేంద్ర పత్తి పరిశోధన సంస్థ, కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో పత్తిపంట సాగుపై క్షేత్రస్థాయి ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ శంకర్‌నారాయణ, డాక్టర్ శంకర్ గణేశ్, కోయంబత్తూర్ సీఐసీఆర్ శాస్త్రవేత్త డాక్టర్ మణివన్నన్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వీరన్న, జమ్మికుంట కేవీకే ప్రధాన శాస్త్రవేత్త వెంకటేశ్వరరావు సాంద్ర సాగుతో కలిగే ప్రయోజనాలు తెలిపారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు శ్రీనివాస్‌రెడ్డి, విజయ్, ఏఈవో తిరునగరి నిఖిల్‌కుమార్, రాశి కంపనీ సీడ్స్ జిల్లా ప్రతినిధి వెంకటరెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్లు రాజేశ్, హరీశ్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెల్త్ క్యాంప్



విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ జరీనా పర్వీన్

హుజూరాబాద్‌టౌన్,అక్టోబర్ 6: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు జరీనా పర్వీన్ అధ్యాపకులు, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమున్నవారికి మందులు పంపిణీ చేశారు. ఇక్కడ కళాశాల ప్రిన్సిపాల్ నిర్మల, ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్ సుగుణ, అధ్యాపకులు ప్రసాద్, తులసీ దాస్, జనార్దన్, వాసుదేవరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.